# మార్కెట్లో 'లేస్' కొత్త ఉత్పత్తులు

హైదరాబాద్ (వి.వి) : ప్రముఖ చిరుతిళ్ళ ఉత్పాదక సంస్థ 'ఫ్రిటో లేస్ ఇండియా' బుధవారం నాలుగు కొత్త ఉత్పాదనలను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఈ నాలుగు రకాల ఉత్పాదనలను వినియోగదారుల సలహాలు, సూచనల మేరకు రూపొందించినట్లు కంపెనీ ఉన్నతాధికారి రుచిరా జైట్లీ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. కొత్త ఉత్పాదనల కొరకు 13 లక్షల 50 వేల మంది సలహాలు, సూచనలిచ్చారని, వీటి నుంచి నాలుగు ఆలోచనలను ఎంపిక చేసి ఈ ఉత్పత్తులను రూపొందించినట్లు ఆమె చెప్పారు. రెండు నెలలపాటు ఈ ఉత్పత్తులను మార్కెట్లో విక్రయిస్తామని, అనంతరం వినియోగదారుల ఆదరణ ఎక్కువగా పొందిన ఉత్పత్తులను మాత్రమే ఉత్పత్తి చేసి విక్రయిస్తామని ఆమె ప్రకటించారు. ఈ నాలుగు ఉత్పత్తుల రూపకర్తలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున కంపెనీ చెక్కులు అందజేసింది. వినియోగదారులు ఈ నాలుగు ఉత్పత్తుల్లో ఏది రుచికరమైనదో 9880298802 మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ చేసి తెలుపవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. కంపెనీ వెబ్‌సైట్ ద్వారా కూడా తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చని లేదా 8002098802 మొబైల్ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఇలా తమ అభిప్రాయాలు తెలియజేసిన వారికి బహుమతులు అందజేయనున్నామని, ప్రతిగంటకు ఒకరు ఐపాడ్‌ను గెలుచుకోవచ్చని ఆమె తెలిపారు. టాంగి ట్విస్ట్, మస్తానా మ్యాంగో, హిప్‌హాప్ హనీ, చిల్లా పేరిట ఉన్న ఈ ఉత్పత్తులు దేశవ్యాప్తంగా ఉన్న పది లక్షల చిల్లర దుకాణాల ద్వారా విక్రయించనున్నట్లు ఆమె వివరించారు.